సీఐల బదిలీ

మంచిర్యాల ఏసీసీ/గర్మిళ్ల జనవరి 27 : మంచిర్యాల జిల్లాలో శనివారం పలువురు సీఐలు బదిలీ అయ్యారు. మంచిర్యాల పట్టణ సీఐగా విధులు నిర్వహిస్తున్న ముస్కె రాజు, మంచిర్యాల రూరల్ సర్కిల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న టీ.సంజీవ్‌ను బదిలీ చేస్తూ హైదరాబాద్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరిని ఐజీపీ (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్), ఎంజెడ్ (మల్టీజోన్) -1 కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని, మంచిర్యాల రూరల్ సర్కిల్ సీఐగా రామగుండం సీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న ఆకుల అశోక్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణ సర్కిల్ కార్యాలయానికి ఇంకా ఎవరినీ నియమించలేదు.

బెల్లంపల్లి సబ్ డివిజన్‌లో..

బెల్లంపల్లిరూరల్, జనవరి 27: బెల్లంపల్లి సబ్‌డివిజన్ పరిధిలో రూరల్ సీఐగా పని చేస్తున్న ఎస్.రాజ్‌కుమార్ గౌడ్ రామగుండం టాస్క్‌ఫోర్స్ విభాగానికి బదిలీ కాగా, బెల్లంపల్లివన్‌టౌన్ సీఐగా పని చేస్తున్న ఆర్.బన్సీలాల్ శ్రీరాంపూర్ సీఐగా బదిలీ అయ్యారు. బెల్లంపల్లిరూరల్ సీఐగా గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఎస్‌డీ అప్జలొద్దీన్, బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐగా రామగుండం సీసీఎస్-3 సీఐ గా పని చేస్తున్న ఎన్.దేవయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

చెన్నూర్ రూరల్ సీఐ బదిలీ

కోటపల్లి, జనవరి 26 : చెన్నూర్ రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ బదిలీ కాగా ఆయన స్థానంలో డీ సుధాకర్ చెన్నూర్ రూరల్ సీఐగా రానున్నారు. విద్యాసాగర్‌ను ఐజీపీ ఆఫీస్‌కు బదిలీ చేయగా, పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ సీఐగా విధులు నిర్వహిస్తున్న డీ సుధాకర్‌ను చెన్నూర్ రూరల్ సీఐగా బదిలీ అయ్యారు.

శ్రీరాంపూర్ సీఐగా బన్సీలాల్

శ్రీరాంపూర్, జనవరి 27 : శ్రీరాంపూర్ సీఐగా ఆర్ బన్సీలాల్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న జీ రమేశ్‌బాబును సీఎస్‌బీ 4కు బదిలీ చేశారు. బన్సీలాల్ బెల్లంపల్లి 1 టౌన్ సీఐగా పనిచేసి బదిలీ అయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

CHANGE DATE OF BIRTH

★I, DURGAM SHREYAS, S/o. Durgam Swamy, R/o. Vill: Goleti, Teh: Rebbena, State: Telangana. Change My Date of Birth from 05-05-2018 to 05-03-2018 vide affidavit 06-01-2024, Aadhar Card Birth Certificate.
NT-08585

CHANGE OF NAME

By This deed, I The undersigned **GIRI SHOBHA LATHA W/o. GIRI RAMKISHAN,** Plot No.645, Shanthi Nagar, Gayatri Township, Nirmal Dist. 504106 Telangana State, have changed my name to **GIRI SHOBHA W/o. GIRI RAMKISHAN** for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, రామగుండం: 91827 77679
నిర్మల: 91827 77671, 91827 77677

మామిడిపై లీఫ్ వెబ్బర్ ఎఫెక్ట్..!

- పూత రాకుండా అడ్డుకున్న తెగులు
- ఆలస్యంగా పూత వస్తే
- ఎండలకు నిలవదంటున్న రైతులు

నెన్నెల మండలంలో పూత రాని మామిడి చెట్లు


మామిడి ఆకుల చుట్టూ లీఫ్ వెబ్బర్(బల్లిపాతర)

నెన్నెల, జనవరి 27: మామిడి పంటపై లీఫ్ వెబ్బర్ (బల్లిపాతర) తెగులుతో పాటు మరోవైపు వాతావరణ ప్రభావంతో పూత ఆలస్యంగా వస్తున్నది. ఇప్పటికే పూత, కాత రావాల్సి ఉంది. అనుకున్నంత వర్షాలు కురువకపోవడం నేలలో తేమ శాతం తగ్గడం, సకాలంలో చెట్లు చిగురు రాకపోవడంతో పూత రాకుండా చేసింది. వాతావరణ ప్రభావంతో మామిడి చెట్లపై ఎన్నడూ లేనంతగా తెగుళ్లు వచ్చి పడ్డాయి. ఆదిలోనే మామిడిపంటపై రైతుల ఆశలపై తెగుళ్లు నీళ్లు చల్లినట్లయింది. చెట్లు చిగురించే సమయంలో ఆకులపై లీఫ్ వెబ్బర్ అనే (బల్లిపాతర) వచ్చింది. చిగుళ్లపై బల్లిపాతర చుట్టుకున్నది. దీంతో పూతకు రాకుండా అడ్డుపడ్డది. నవంబర్ నుంచే పూత రావాల్సి ఉంది. జనవరి చివరి వరకు పిందే పట్టాల్సి ఉన్నప్పటికీ పూత ఇప్పుడిప్పుడే వస్తున్నది. ఇప్పుడు పూత నిండుగా వచ్చినా ఫిబ్రవరి , మార్చిలో ఎండలు దంచికొడితే మాత్రం ఆలస్యంగా వచ్చిన పూత ఎండల వేడికి రాలిపోతదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ ప్రభావంతో పూత అనుకున్నత రాదని వచ్చినా అది పిందేగా మారదంటున్నారు. ఇప్పుడిప్పుడే పూత వస్తుందనుకుంటే అప్పుడప్పుడు పొగ మంచు. చలి తీవ్రత , మబ్బులు రావడంతో మరింత జాప్యం అవుతున్నది. ఏటా 1.35లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి కావాల్సి ఉంది. గతేడాది మామిడి పంటకు పండు ఈగ ప్రభావం చూపడంతో చాలా మంది రైతులు పంట కోయకుండానే చెట్టుపైనే వదిలిపెట్టారు. రూ. 50 కోట్ల మేర పంట నష్టం వాటిల్లింది. ఇప్పుడు కూడా ఈ లీప్ వెబ్బర్ నష్ట పరుస్తుందని రైతులు వాపోతున్నారు. వాతావరణంలో ఏర్పడిన మార్పులతో పూత ఆలస్యంగా రాడవడంతో మామిడి వ్యాపారులు ఎవరూ తోటలపై ఆసక్తి చూపడంలేదు. ఎక్కువగా నాగపూర్ వ్యాపారులు పూతసమయంలో వచ్చి తోటలకు అడ్వాన్సులుకూడా ఇచ్చేవారు. కాని పూత రాక పోవడంతో లోకల్ వ్యాపారులు కూడా ముందుకు రావడంలేదు.

పూత సరిగ్గా రావడంలేదు..

ఇప్పటికే మామిడి పూత నిండుగా వచ్చి పిందె వచ్చేది. కానీ ఎక్కడా కనిపించడం లేదు. ఆలస్యంగా పూత వస్తే కాత నిలవదు. యేటా ఏదో ఒక తెగులుతో పంట నష్టపోతున్నం. నాకున్న ఐదెకరాల తోటలో కనీసం పది చెట్లు కూడా పూర్తిగా పూతకు రాలేదు. చెట్టు నిండా బల్లి పాతర పట్టి పూతరాకుండా చేసింది. బల్లి పాతర పోవడానికి వేల రూపాయలు ఖర్చు మందులు కొట్టినా పోలేదు. ఒక్కో చెట్టుకు కనీసం నాలుగు క్వింటాళ్ల పండ్లు రావాలి కానీ వచ్చేలా లేదు. ఈ సారి కూడా నష్టమే వచ్చేలా ఉంది.

-ఆనందపు రాజన్న(మామిడి రైతు)

యాభై ఎకరాలు కౌలుకు తీసుకున్న ఏమైతదో..

యాభై ఎకరాల తోటలను కౌలుకు తీసుకున్న. ఈ సారి పూత వచ్చే సమయం పూర్తవుతున్న ఎక్కడా పూత కనిపించడంలేదు. వచ్చిన పూత కూడా నిలుస్తుందో లేదోనని భయంగా ఉంది. గతేడాది రెండు వందల ఎకరాలకు పైగా తోటలను గుత్తకు తీసుకున్న. పండు ఈగ తెగులుతో చాలా నష్టపోయాను. ఇప్పటి వరకు తోటల్లో చెట్లపై అనుకున్నంత పూత రాలేదు. వచ్చిన పూత కూడా అంతంతా మాత్రంగా వస్తుంది. ఎండలు ముదిరితే పిందే నిలిచేలా లేదు.

-గన్న అంజన్న (మామిడి వ్యాపారి)

ఆర్టీసీ లహరి బస్సులను వినియోగించుకోవాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు
- మంచిర్యాల డిపోలో నాలుగు బస్సులు ప్రారంభం

జెండాఊపి లహరి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలటౌన్, జనవరి 27: మంచిర్యాల ఆర్టీసీ డిపోకు కొత్తగా వచ్చిన నాలుగు లహరి ఏసీ, స్లీపర్ బస్సులను ఎమ్మెల్యే కే ప్రేంసాగర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. దీనిద్వారా ఇప్పటివరకు మంచిర్యాల డిపో పరిధిలో 13 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 11కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగించుకున్నట్లు తెలిపారు. కొత్తగా వచ్చిన లహరి బస్సుల్లో అధునాతనమైన సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం ఉంటుందని, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. నిర్ణీత గడువులోగా ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామని తెలిపారు. మంచిర్యాల పట్టణంలో ప్రతి రోజూ తాగునీరందిస్తామని, అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రవీంద్రనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలి

మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడలో రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో పాక్షికంగా ఇంటి నిర్మాణాలు, స్థలాలను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సాయం అందజేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. రోడ్డువిస్తరణ పనులు సాగకుండా అడ్డుకుంటున్న ఇండ్ల యజమానులతో ఎమ్మెల్యే మాట్లాడారు. పనులు సాగేలా చూడాలని, కోరారు. 60 ఫీట్లు ఉన్న రోడ్డు 55 ఫీట్లకు తగ్గిందని, ఇంకా తగ్గించడం కుదరదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, మున్సిపల్ ఇంజినీర్లు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నా.రు.

ఎమ్మెల్యే పరామర్శ

లక్షెట్టిపేట, జనవరి27: లక్షెట్టిపేట మండలంలోని దొడేపల్లికి చెందిన గాగిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అతని కుటుంబాన్ని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పరామర్శించారు.

వచ్చే నెల 9న చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక

మంచిర్యాలటౌన్, జనవరి 27: మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ వచ్చే నెల 9న ఎన్నుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. గతనెల 15న మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్‌పై మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. జనవరి 11న సమావేశం ఏర్పాటు చేశారు. 26 మంది కాంగ్రెస్, ఒక బీజేపీ కౌన్సిలర్‌తో కలిపి 27 మంది కౌన్సిలర్లు అవిశ్వానికి మద్దతుగా నిలువడంతో చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులు ఊడిపోయాయి. కాగా, అవిశ్వాస తీర్మానానికి ఒకరోజు ముందే చైర్మన్, రెండు రోజుల ముందు వైస్‌చైర్మన్ తమ రాజీనామాలను అందజేశారు. అయితే ఆ రాజీనామాలను ఆమోదించక ముందే అవిశ్వాసంలో పదవులు కోల్పోయారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

సీసీసీ నస్పూర్, జనవరి 27: తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలను పురస్కరించుకుని సీసీసీ నస్పూర్ కృష్ణవేణి పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ పరీక్షలను సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్ ప్రారంభించి, విద్యార్థులకు ప్రశ్నపత్రాలను అందజేశారు. విద్యార్థులకు పాఠశాల దశ నుంచే సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులు వచ్చే నెల 3న జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, ట్రస్మా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రమోద్, కృష్ణారెడ్డి, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి చేయూత

ఆర్థిక సహాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

దండేపల్లి, జనవరి27: మండలంలోని పాతమామిడిపెల్లికి చెందిన కస్తూరి దేవయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అతనితో పాటు పతరగతి చదువుకున్న 1984-85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.36వేల ఆర్థిక సహాయాన్ని భార్య వసంతకు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నూర తిరుపతి, అక్కల తిరుపతి, గోళి రవీందర్, ఎస్ లింగయ్య, బొలిశెట్టి దత్తయ్య, కానగంటి చంద్రయ్య, ఎర్రం నర్సయ్య, రాజన్న, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

ఉచిత కరెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీసీసీ నస్పూర్, జనవరి 27: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీలు ఉచిత కరెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో దాదాపు 2800మంది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటి వరకు 2వేల మంది ఉచిత కరెంట్‌కు దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్న ఎంపీపీ రమాదేవి

నెన్నెల,జనవరి 27: బీఆర్ఎస్ మండల యువజన నాయకులు పుప్పాల రఘు స్మారకంగా నెన్నెలలో నిర్వహించిన బెల్లంపల్లి నియోజక వర్గ రూరల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ రమాదేవి శనివారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 41 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్యాంపటేల్, మండల పార్టీ అధ్యక్షుడు సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, నెన్నెల సర్పంచ్ తోట సూజాత, ఎంపీటీసీ తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, సున్నం రాజు, అశోక్‌గౌడ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

తాజుద్దీన్ బాబా జయంతి

బెల్లంపల్లి, జనవరి 27: హజరత్ తాజుద్దీన్ బాబా రహ్మతుల్లాహ్ అలైహ్ 163వ జయంతిని శనివారం బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరీ స్వామి చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై సత్యనారాయణ, నాయకులు గెల్లి జయరాం, ఎండీ. గౌస్, ఎండీ జావీద్‌ఖాన్, తాజ్‌ఖాన్, రసూల్ షరీఫ్, మత్తమారి సత్తిబాబు, లక్ష్మణ్‌చారి, షేక్, గౌస్, ఎం.డీ అసీఫ్, అఫ్జల్ బాబా, అమానుల్లాహ్ ఖాన్, బ్రహ్మం, ఫిరోజ్‌ఖాన్, షాదఫ్ పాల్గొన్నారు.

భూసార పరీక్షల పై అవగాహన

మందమర్రి రూరల్, జనవరి 27 : మండలంలోని సారంగపల్లిలో శనివారం భూసార పరీక్షలపై ప్రొ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పొలాస, జగిత్యాల ప్రతినిధి, ముత్యం తిరుపతి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర విద్యార్థులు సుమన్, వెంకటేశ్, రైతులు ఫిరోజ్, కమలామనోహర్ రావు, రాయమల్లు, మహేందర్, పోషయ్య మధు తదితరులు ఉన్నారు.

ఐకమత్యంతో ఉండాలి

మందమర్రి, జనవరి 27: ప్రైవేట్ ఎల్క్ట్రీషియన్‌లు ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రైవేట్ ఎల్క్ట్రీషియన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పిలుపు నిచ్చారు. ఎల్క్ట్రీషియన్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యుత్ బల్బును కనిపెట్టిన పితామహుడు థామస్ అల్వా ఎడిసన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పతాకాన్ని ఆవిష్కరించారు. థామస్ అల్వా ఎడిషన్ బల్బు కనిపెట్టిన రోజును ఎల్క్ట్రీషియన్ దినోత్సవంగా ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎల్క్ట్రీషియన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అజీజుర్‌రెహమన్, ప్రధాన కార్యదర్శి పిల్ల మల్లేశ్, కోశాధికారి మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు కుమార్, శ్రీనివాస్, రబ్బాని, హైమద్, శేఖర్, సురేశ్, వాసు, సందీప్, శివప్రసాద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కన్నెపల్లి, జనవరి 27 : వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని భీమిని ఎస్ఐ ప్రశాంత్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం భీమిని లో హెల్మెట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్, తదితర నిబంధనలపై వివరించారు.

రామకృష్ణాపూర్, జనవరి 27: క్యాతనపల్లిలోని రైల్వే గేట్ వద్ద రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే వారికి పువ్వులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

రిజిష్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ఏసీసీ, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మరింత మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో సుబ్బారాయుడు, ఆర్ ఎంవో భీష్మ, డీసీహెచ్ఎస్ కోటేశ్వర్‌తో కలిసి తనిఖీ చేశారు. దవాఖానలోని వార్డులు, అటెండెన్స్, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలలో రక్తహీనతను తగ్గించేందుకు పోషకాహార కిట్లను అందిస్తామన్నారు. వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్పొరేట్, ప్రైవేట్ దవాఖానలకు ధీటుగా మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. గైర్హాజరు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లో బీసీలకు అన్యాయం

మంచిర్యాల అర్బన్, జనవరి 27 : రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ సలహాదారుల పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించకపోవడం శోచనీయమని బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శ్రీపతి రాములు, అంకం సతీశ్, గుండా రాజమల్లు, నీలం రవి అన్నారు. మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు బీసీలకు అర్హత లేదా ? అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా ఇవ్వలేదని, మంత్రివర్గంలో కూడా నామమాత్రంగానే అవకాశాలు కల్పించారన్నారు. హైకోర్టులో కూడా అడ్వకేట్ జనరల్‌గా, అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా బీసీలకు అవకాశం కల్పించకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'మూడు నెలలుగా మున్సిపల్ సమావేశం నిర్వహించడం లేదు'

బెల్లంపల్లి, జనవరి 27: బెల్లంపల్లి మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం వెంటనే నిర్వహించాలని 20 మంది కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. మూడు నెలల నుంచి నిర్వహించకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన కాంట్రాక్ట్ పారిశుధ్య, నర్సరీ కార్మికులను వెంటనే విధుల్లో చేర్చుకోవాలని పేర్కొన్నారు.ప్రతి వార్డుకూ శాశ్వత పారిశుధ్య కార్మికుడిని నియమించాలని తెలిపారు. క్రమం తప్పకుండా చెత్తబండ్లను వార్డులోకి పంపించాలని కోరారు.

విద్యతోనే ఉన్నత స్థితి

మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ డాక్టర్ లలిత

మంచిర్యాల అర్బన్, జనవరి 27 : మహిళలు విద్యతోనే ఉన్నత స్థితికి చేరుకుంటారని మహిళా సాధికారత విభాగం కో ఆర్డినేటర్ ఆర్ లలిత అన్నారు. శనివారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డీ సుమతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే శివలీల, మహిళా సాధికారత విభాగ సభ్యులు కవితారాణి, స్వప్న, సుదగోని ప్రణవి, శైలజ, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

మంచిర్యాల అర్బన్, జనవరి 27 : మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను త్వరలో అందచేస్తామని ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు.

సింగరేణి

బెల్లంపల్లి : జెండా ఎగురవేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

టీబీజీకేఎస్‌తోనే హక్కుల సాధన

బెల్లంపల్లి, జనవరి 27: టీబీజీకేఎస్ సంఘంతోనే సింగరేణి కార్మికుల హక్కులు సాధించి పెట్టినట్లు టీబీజీకేఎస్ నాయకులు రాజనాల రమేశ్, సిద్ధంశెట్టి సాజన్ తెలిపారు. శనివారం మందమర్రి ఏరియాలోని శాంతిఖని శాఫ్ట్ ఆవరణలో జరిగిన టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందాయని వివరించారు. టీబీజీకేఎస్ కార్యాలయం ఆవరణలో కేంద్ర కమిటీ నాయకులు గెల్లి రాజలింగు యాదవ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా దవాఖాన పిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో..

శ్రీరాంపూర్ : ఎస్ఆర్పీ 3గనిపై..

శ్రీరాంపూర్, జనవరి 27: శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, ఓసీ పీలు, డిపార్ట్‌మెంట్లలో ఏరియా నాయకులు పెట్టం లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శి పానగంటి సత్తయ్య ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఎస్ఆర్పీ 3 గనిపై పిట్ సహాయ కార్యదర్శి సాదుల భాస్కర్, వెంకట్‌రెడ్డి, ఆర్కే న్యూటెక్‌పై పుప్పాల సంపత్, ఆర్కే 7పై డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తొంగల రమేశ్, బానోత్ రాజునాయక్, ఆర్‌కే.6 గనిపై బ్రా ంచ్ కార్యదర్శి పానగంటి సత్తయ్య, గొర్ల సంతోష్ జెండాలను ఆవిష్కరించారు.

టీబీజీకేఎస్ కార్యాలయంలో..